క్లుప్తంగా

వసతిగృహం తనిఖీ



పరిశీలిస్తున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: మంథనిలోని సమీకృత బాలుర వసతి గృహాన్ని శనివారం ఆర్డీవో హనుమానాయక్ తనిఖీ చేశారు. వసతి గృహం పరిశీలించి పలు సూచనలు చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.

యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న మంథని సీఐ రాజు

మంథని: ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో గ్రామాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని మంథని సీఐ బి.రాజు సూచించారు. మంథని మండలం ఎక్లాస్‌పూర్‌లో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి చలాన్లు వేశారు. సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంథని, రామగిరి ఎస్సైలు రమేశ్, చంద్రకుమార్ ఉన్నారు.

ఆర్థిక చేయూత



నగదు అందజేస్తున్న మిత్రులు

రామగుండం: పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1986–87లో పదో తరగతి చదివిన మిత్రబృందం పెరాలసిస్‌తో బాధపడుతున్న మోత్కూరి నాగేందర్‌కు ఆర్థిక చేయూత అందించారు. మిత్రుడి పరిస్థితి తెలుసుకున్న మిత్రబృందం శనివారం రూ.12వేల నగదుతో పాటు 150 కేజీల బియ్యం అందజేశారు. రాజబాబు, కందుల పోశం, డి.శ్రీనివాస్, తూళ్ల రాజనర్సయ్య, కత్తెరమల్ల రమేశ్, కందుల సత్యనారాయణ, రాపోలు రవీందర్‌రావు, సాదుల రమేశ్, పానిగంటి సత్యనారాయణ ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలని ఆందోళన



ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

ముత్తారం: మండల కేంద్రం ముత్తారంలోని కాసర్లగడ్డ బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు లేక మహిళలు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని శనివారం స్థానికులు ఆందోళన తెలిపారు. పెద్దపల్లి, గోదావరిఖని, మంథనికి వెళ్లే ప్రధాన కూడలి బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోలన చేశారు. గతంలో కాసర్లగడ్డ బస్టాండ్ వెనుక భాగంలోని ప్రభుత్వం తవ్వించిన మంచినీటి బావిని సైతం పూడ్చి ఇల్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. బస్టాండ్ కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానికులు కోరారు. అనంతరం ముత్తారంలో తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందచేశారు. స్థానికులు పెయ్యాల కుమార్, అమ్ము శ్రీనివాస్, అలుగం రాజేశం, అలువోజ్ రవీందర్, నూనూటి కృష్ణ, పింగిలి దేవేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఇందారపు లక్ష్మి పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతం చేయండి

గోదావరిఖనిటౌన్: దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు సూచించారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ సన్నాహక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గోదావరిఖని సబ్ డివిజన్ జడ్జి శ్రీనివాసులు, మున్సిఫ్ మెజిస్ట్రేట్‌లు ఎన్.మంజుల, వెంకటేశ్ దుర్వ, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రసాదరావు, బి.రాజుగౌడ్, ఎస్‌ఐలు సమ్మయ్య, సతీశ్, వెంకట్, డేగ రమేశ్, చంద్రకుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: చిన్నారులతో చైర్‌పర్సన్ మమత



ధర్మారం: వివిధ వేషధారణలో విద్యార్థులు



సుల్తానాబాద్: వేడుకల్లో విద్యార్థులు

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జిల్లావ్యాప్తంగా శనివారం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్టి కొట్టి సందడి చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి: జెమ్స్ మోడల్ పాఠశాలలో..



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లి పాఠశాలలో..



కాల్వశ్రీరాంపూర్ పాఠశాలలో వేడుకలు



రామగుండం: వేషధారణలో చిన్నారులు



జూలపల్లి: న్యూబ్రిలియంట్ పాఠశాలలో..



ఎలిగేడు: గాయత్రి పాఠశాలలో..



యైటింక్లయిన్‌కాలనీ: వేషధారణలో విద్యార్థులు

నాలాల నిర్మాణం త్వరగా పూర్తి చేయండి

కోల్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు నెలల్లో నాలాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి కలెక్టర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. టీయూఎఫ్‌ఐడీసీ నిధుల ద్వారా రామగుండం కార్పొరేషన్‌లో మంజూరు చేసిన డ్రైనేజీలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కృష్ణా టెంపుల్ సమీప మేజర్ నాలాను, ప్రధాన రహదారిని పరిశీలించారు. స్థానిక వెజిటబుల్ మార్కెట్ నాలాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్ పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న కలెక్టర్

సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పెద్దపల్లిరూరల్: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, టీఎస్ఎంఐడీ తదితర శాఖల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్‌బాబు, ఈఈ ఆర్ బీ భావ్‌సింగ్ పాల్గొన్నారు.

కొండగట్టుకు పాదయాత్రగా మాలధారణ స్వాములు

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలోని కురుమపల్లికి చెందిన హన్మాన్ మాలధారణ భక్తులు శనివారం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు. 21రోజుల పాటు అర్థమండల దీక్ష పూర్తిచేసిన 20మంది మాలధారణ స్వాముల బృందం గ్రామంలోని హన్మాన్ ఆలయంలో పూజారి రఘునాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి అనంతరం పాదయాత్రగా కొండగట్టుకు వెళ్లారు. మేకల సంతోష్, బీటీ శేఖర్, అశోక్, జడల శ్రీనివాస్, జోగుల తిరుపతి, అంజయ్య, కడారి హరీశ్, కొయ్యడ సందీప్ తదితరులు ఉన్నారు.



కొండగట్టుకు బయలుదేరిన స్వాముల బృందం

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

పాలకుర్తి: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తోందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రూ.46లక్షల సర్వశిక్షా అభియాన్ నిధులతో నిర్మించిన పాలకుర్తి మండల విద్యాధికారి కార్యాలయం భవన సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా పుట్నూర్ గ్రామ శివారులో గల కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.40లక్షలతో నిర్మించనున్న ప్రహరీతో పాటు రూ.23లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీరోడ్లు, కల్వర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఎంపీడీవో శశికళ, ఎంఈవో రాజయ్య, మండల నోడల్ అధికారి విమల, బసంత్‌నగర్ హెచ్‌ఎం .గాయత్రీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్

ధర్మారం: రౌడీషీటర్‌లు తమ ప్రవర్తనను మార్చుకుని మంచి మార్గంలో నడుచుకోవాలని లేకుంటే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. ధర్మారం పోలీస్‌స్టేషన్‌లో శనివారం రౌడీషీటర్‌లు, పాత నేరస్తులతో సీఐ సమావేశం ఏర్పాటు చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. నేర ప్రవృత్తిని మానుకోవాలని సూచించారు. ఎస్సై శీలం లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులు సాధించిన చరిత్ర ఏఐటీయూసీకే ఉంది

గోదావరిఖని: సింగరేణి కార్మికుల హక్కులు సాధించిన ఘనత ఏఐటీయూసీకే ఉందని నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి అన్నారు. జీడీకే–2ఏ గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో శనివారం వారు మాట్లాడారు. నాయకులు నాగేంద్రకుమార్, గౌస్, శ్రీనివాస్, రమేశ్, ప్రభాకర్, ప్రవీణ్, రాజేందర్, వెంకటేశ్, మధూకర్, అంజయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, మధు పాల్గొన్నారు. పలువురు యూనియన్‌లో చేరగా వారికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.

సంక్షిప్త వార్తలు

● **ఆలయ అర్చకులకు సహకారం**

మంథని: మండలంలోని కన్నాల వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులకు తమ కుటుంబ సభ్యుల సహకారంతో ప్రతీనెల రూ.9వేలు అందించనున్నట్లు మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ తెలిపారు. శనివారం అర్చకులకు ఖర్చుల నిమిత్తం రూ.9వేలు అందించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ముస్కుల నారాయణరెడ్డి కుమారుడు శ్రావణ్‌రెడ్డి సహకారంతో ప్రతీ నెల సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు.

● **సైబర్ మోసాలపై జాగ్రతగా ఉండాలి**

కమాన్‌పూర్: సైబర్ మోసాలపై ప్రజలు జాగ్రతగా ఉండాలని కమాన్‌పూర్ ఎస్సై ప్రసాద్ అన్నారు. మండలంలోని రొంపికుంటలో పోలీస్ కళాబృందం శనివారం రాత్రి అవగాహన కల్పించారు.

● **ఎల్‌వోసీ అందజేత**

ముత్తారం: ముత్తారం మండలం మైదంబండకు చెందిన బూడిత లత అనారోగ్యంతో హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. మంజూరైన రూ.1,50,000 విలువ గల ఎల్‌వోసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి శనివారం అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలాజీ తెలిపారు.

● **నియామకం**

ధర్మారం: ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ సభ్యుడిగా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నూతి మల్లయ్య ఎంపికైనట్లు రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు మురళి ఒక ప్రకటనలో తెలిపారు.

● **రుణమాఫీపై రాద్ధాంతం సరికాదు**

మంథని: సాంకేతిక కారణాలతో కొంత మందికి రుణమాఫీ వర్తించకపోతే బీఆర్‌ఎస్ నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ అన్నారు. అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఆ దిశగా చర్యలు తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.

● **28, 29 తేదీల్లో మండలస్థాయి పోటీలు**

ఎలిగేడు: పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో కవిత తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ సుల్తాన్‌పూర్ పాఠశాలలో 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంఈవో తెలిపారు.

● **అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ**

కోల్‌సిటీ: అవగాహనతోనే హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ సాధ్యమని గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్, వై.ఆర్.జి కేర్ కోఆర్డినేటర్ మధు అన్నారు. స్థానిక గంగానగర్‌లో శనివారం రామగుండం ఏరియా లారీ యజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా హెచ్ఐవీ, ఎయిడ్స్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

● **న్యాయవాదులకు వైద్యపరీక్షలు**

సుల్తానాబాద్: స్థానిక కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం కరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ ప్రారంభించారు. సుమారు 150 మందికి బీపీ, షుగర్, ఇసీజీ, 2డి ఏకో వైద్య పరీక్షలు నిర్వహించారు.

● **విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి**

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్‌తండాలో శనివారం విద్యుత్‌షాక్‌తో ఆవుమృతి చెందింది. ఉదయం మేతకు వెళ్లిన ఆవు 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కలిగిన విద్యుత్ స్తంభం వద్ద మేస్తుండగా ఎర్త్ వైరుకు విద్యుత్‌షాక్ రావడంతో ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. దాదాపు రూ.30వేల వరకు నష్టం వాటిల్లినట్లు ఆవు యజమాని సక్రియా తెలిపారు.

● **ఆయుష్ సేవలు వినియోగించుకోవాలి**

జూలపల్లి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో వయోవృద్ధులకు ఆయుష్ కేంద్రం మండల వైద్యాధికారి సయ్యద్ అబ్దుల్ రాషే పరీక్షలు చేసి యునాని మందులు అందజేశారు.

● **స్టడీ మెటీరియల్ అందజేత**

పెద్దపల్లిరూరల్: జిల్లా గ్రంథాలయానికి శనివారం బీఎస్‌రావు ఫౌండేషన్ వారు స్టడీ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య, ఫణీందర్, దినేశ్ ఉన్నారు.

● **కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలివ్వాలి**

గోదావరిఖని: కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆర్జీ–2 డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.

● **విద్యార్థులకు క్విజ్‌పోటీలు**

సుల్తానాబాద్: జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఐపీఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి అందించారు.

● **ఆరుతడి వరిసాగుపై అవగాహన**

కాల్వశ్రీరాంపూర్: ఆరుతడి వరిసాగుపై శనివారం పెగడపల్లి రైతువేదిక భవనంలో రైతులకు కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఆరుతడి పద్ధతిపై రైతులు అవగాహన పెంచుకొని అధిక దిగుబడి పొందాలని కేవీకే కేవీకోఆర్డినేటర్ శ్రీనివాస్, వీఆర్‌ఎస్ శాస్త్రవేత్త శ్రీధర్ సూచించారు. పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, ఏవో నాగార్జున, సీఈవో మురళీధర్, సుధాకర్, కోఆర్డినేటర్‌లు వెంకటరమణ, స్వప్న, ప్రత్యూష, వశిష్ఠ, కుమార్ పాల్గొన్నారు.

● **అధ్యాపకురాలికి డాక్టరేట్**

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకురాలిగా పని చేస్తున్న గిర్నాల శారదకు ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులు డాక్టర్ డీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజ ఆమెకు అభినందనలు తెలిపారు.



జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ ఏరియా సింధూర కళాశాల రోడ్డు, నర్రాశాలపల్లె రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఇటీవల కలెక్టర్ కోయ శ్రీహర్ష గుంతమయంగా ఉన్న రోడ్డులో గుంతలు పూడ్చివేయాలని ఆదేశించారు. అయినా రోడ్డుపై గుంతలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్టీపీసీ రామగుండం సంస్థ సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేయించేందుకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సీహెచ్ శ్రీకాంత్, నగరపాలక కమిషనర్, ఫోన్ : 98499 05878

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46608

బీఆర్‌ఎస్ పాలనలో రైతులకు ఒరిగిందేమీ లేదు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ చేసి ఓర్వలేక మాజీ మంత్రులు, తన్నీరు హరీశ్‌రావు, కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లెలో రూ.10లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. పదేళ్ల పరిపాలించిన బీఆర్‌ఎస్ హయంలో రైతులకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో వివిధ కారణాలతో రూ.2 లక్షల ఖాతాలు ఆగిపోయాయని, ఇబ్బందులు తొలగించడం కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రుణమాఫీ విషయంలో రేషన్‌కార్డులు లేని రైతుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామన్నారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ పిట్టల రవికుమార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజన్న, కాంగ్రెస్ నాయకులు పిట్టల కొమురయ్య, దాసరి సమ్మయ్య, ఆటో సమ్మయ్య, పిట్టల రామయ్య, మారం రవి, వేల్పుల కిష్టస్వామి, యాదగిరి నరేశ్, బండి కుమార్ పాల్గొన్నారు.

బదిలీ అధికారికి సన్మానం



సన్మానిస్తున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని జీడీకే–2వ గని మేనేజర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న తిరుపతిని జీఎం లలిత్ కుమార్ శనివారం ఘనంగా సన్మానించారు. జీఎం చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్‌రావు, ఏరియా సేఫ్టీ అధికార భైద్యా పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మంథని: గ్రామ పంచాయతీ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదనిచ పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. మంథనిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు ప్రతీ నెల ఒకటో తేదీన వేతనాలు అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినా ఆచరణలో అమలు కావడం లేదని ఆరోపించాఆరు. మంథని సామాజిక వైద్యశాల, మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి 7నెలలుగా, మధ్యాహ్న భోజన కార్మికులకు 3నెలలుగా వేతనాలు అందడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అందిస్తామన్న హామీ నెరవేర్చాలన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు గణేశ్, నాయకులు రవి, రాజయ్య, చందు, శ్రావణ్, రాజయ్య ఉన్నారు.

యువత గంజాయికి బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు

గోదావరిఖని: యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. డ్రగ్స్, సైబర్‌క్రైం గురించి ఆర్జీ–1 వోకేషనల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(వీటీసీ)లో శనివారం అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతీఒక్కరు సహకరించాలన్నారు. పోలీసు అధికారులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

అందరికీ రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

పెద్దపల్లిరూరల్: పంటసాగు చేసుకున్న రైతులను రాష్ట్రప్రభుత్వం అయోమయంలో పడేసి ఆగమాగం చేస్తోందని, సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. పెద్దపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. నాయకులు ఠాకూర్ రాంసింగ్, కన్నం అంజయ్య, పర్శ సమ్మయ్య, జంగ చక్రధర్‌రెడ్డి, తూడి రవి, శ్రీనివాసరావు, రమేశ్, నర్సింగం, జగన్, కాంతారావు, ప్రకాశ్, సంతోష్, రాజవీరు, మనోహర్, విజయ్ ఉన్నారు.

జాతీయ అంతరిక్ష దినోత్సవం



బహుమతి ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

రామగుండం: జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని శనివారం పట్టణంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, సైన్స్ ఉపాధ్యాయులు సంయుక్తంగా పీఎస్‌ఎల్‌వీ ఉపగ్రహ నమూనా తయారు చేసి దాని పనితీరును వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల ప్రవీణ్, బందారపు యాదగిరిగౌడ్, నోయల్ జోసెఫ్ హాజరయ్యారు.

మహిళల భద్రతపై అవగాహన

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎస్‌హెచ్‌జీ, మండల సమాఖ్య వీవో సమావేశంలో శనివారం సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ధారవేణి స్వప్న పలు అంశాలపై అవగాహన కల్పించారు.